క్లుప్తంగా

18లోగా ఇంటిస్థలాల రిజిస్ట్రేషన్లు పూర్తి

నాదెండ్ల: పేదలకు కేటాయించిన ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పనుల ప్రక్రియను మంగళవారం ఎంపీడీవో షేక్ జాకీర్ హుస్సేన్ పరిశీలించారు. కనపర్రు, గణపవరం గ్రామాల్లోని సచివాలయాలు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18లోగా ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పూర్తవుతుందన్నారు. లబ్ధిదారులందరికీ రిజిస్ట్రేషన్ చేస్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో కనపర్రు సర్పంచ్ పెరుమాళ్లపల్లి వెంకటేశ్వర్లు, గణపవరం పంచాయతీ కార్యదర్శి మారుతిబాబు, వీఆర్వోలు సాంబశివరావు, సచివాలయ కార్యదర్శులు కవిత, జ్యోతిర్మయి, రాంప్రసాద్ ఉన్నారు.

పాత కక్షలతో వ్యక్తిపై దాడి



రొంపిచర్ల: మండలంలోని తురిమెళ్ల గ్రామానికి చెందిన గొల్లపూడి శ్రీనివాసరావును పాత కక్షల నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన బంధువులు గొల్లపూడి రామారావు, గొల్లపూడి కొండయ్య మరి కొందరు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. పోలీసుల కథనం ప్రకారం.. శ్రీనివాసరావు బైక్‌పై నరసరావుపేటకు వెళ్తున్నాడు. బైక్‌పై వెళ్తున్న శ్రీనివాసరావును విప్పర్లపల్లి సమీపంలోకి రాగానే గొల్లపూడి రామారావు, కొండయ్య మరో ఇద్దరు ఆటోతో బైక్‌ను ఢీకొట్టారు. బైక్ మీద నుంచి కింద పడ్డ శ్రీనివాసరావును వారు కొట్టి తీవ్రంగా గాయపరిచారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ కేపీ రవీంద్ర సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. తీవ్ర గాయాలైన శ్రీనివాసరావును చికిత్స నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన వెల్లడించారు.

గురుకులానికి దరఖాస్తులు ఆహ్వానం

వినుకొండ(నూజెండ్ల): నూజెండ్ల మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో 2024–25 సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎన్.వి.రమణమ్మ మంగళవారం తెలిపారు. 5వ తరగతి ప్రవేశానికి ఈ విద్యా సంవత్సరం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు, ఇంటర్ ప్రవేశానికి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని, ఈ నెల 23వ తారీకు లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఏ ప్రాంతం వారైనా అర్హులని తెలిపారు. ఎవరికైనా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం తెలియకపోతే ఉప్పలపాడు పాఠశాలకు రావాలని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నరసరావుపేట: మండలంలోని నాలుగు గ్రామాలకు బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జిల్లా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వై.ఏడుకొండలు మంగళవారం పేర్కొన్నారు. 33 కేవీ మిట్టపల్లి లైను మరమ్మతుల నిమిత్తం యల్లమంద, గురవాయపాలెం, గోనెపూడి, చిన తురకపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఆపేయటం జరుగుతుందన్నారు.

పేటలో యువకుడి ఆత్మహత్య

చిలకలూరిపేట టౌన్: తన ప్రేమ విఫలం అవుతుందన్న భయంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం వెలుగు చూసింది. అర్బన్ పోలీసుల కథనం ప్రకారం పట్టణంలో టిడ్కో గృహాల్లో నివసించే గుగులావత్ గోపీచంద్ నాయక్ (23) కారు డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. సమీపంలో ఉన్న మైనర్ బాలికను ప్రేమించాడు. వీరి ప్రేమ వ్యవహారం తెలిసి గోపిచంద్ బంధువులు బాలిక తల్లిదండ్రులతో మాట్లాడితే వివాహానికి సమయం ఉందని, చదువు పూర్తి అయిన తదుపరి మాత్రమే వివాహం జరిపిస్తామని చెప్పారు. ఈ విషయం తెలిసి, ప్రేమించిన బాలికతో వివాహం జరగదని మనస్తాపంతో గోపిచంద్ సోమవారం రాత్రి చెరువు రోడ్డులోని చెట్టుకు చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు తల్లి రుక్మిణీ బాయికి సమాచారం అందించారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ మద్యం కేసులో..

నరసరావుపేట టౌన్: అక్రమ మద్యం కేసులో నిందితురాలిని అరెస్ట్ చేసి ఆమె వద్ద నుంచి 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో సీఐ నయనతార మంగళవారం తెలిపారు. నాదెండ్ల మండలం కనపర్రు గ్రామానికి చెందిన చెవుల నారాయణమ్మ అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టణ శివారు ఎస్ఆర్‌కేటీ కాలనీ వద్ద పట్టుబడిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితురాలిని కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు.

రంగోత్సవ్‌లో సొలస పాఠశాలకు బహుమతులు

యడ్లపాడు: ముంబైకి చెందిన రంగోత్సవ్ సంస్థ ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో మండలంలోని సొలస గ్రామంలోని ప్రభుత్వ ఏఏ ప్రాథమిక పాఠశాలకు బహుమతుల పంట వరించింది. కలర్స్, గ్రీటింగ్ కార్డు, హ్యాండ్‌రైటింగ్ విభాగాల్లో పాఠశాల విద్యార్థులు ప్రతిభా నైపుణ్యాలను ప్రదర్శించగా, 11 మంది బహుమతులు సాధించారు. వీరిలో 9 మందికి గోల్డ్‌మెడల్స్, ఇద్దరికీ సిల్వర్ మెడల్స్, ఆల్ రౌండర్‌గా నిలిచి ఒకరికీ ట్రోఫీ దక్కాయి. పోటీల్లో పాల్గొన్న అందరికీ సర్టిఫికెట్లు, వారి తల్లిదండ్రుల్ని అభినందిస్తూ పత్రాలు పాఠశాలకు వచ్చాయని పాఠశాల హెచ్ఎం షేక్ జున్ను సాహెహెబ్ తెలిపారు. వీరితో పాటు కొండవీడు గ్రామంలోని ఎంపీయూపీ స్కూల్ విద్యార్థులకు ఆయా విభాగాల్లో ప్రత్యేక శిక్షణ అందించినందుకు జున్ను మాస్టారుకి ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ విభాగంలో కళాజీవి అవార్డు వచ్చినట్లు వెల్లడించారు.

పేదల అభ్యున్నతే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యం

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- చీకటీగలపాలెంలో అభివృద్ధి పనులు



గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. వినుకొండ రూరల్ మండలం చీకటీగలపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం భవనాలను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ పరిపాలన వ్యవస్థను తీసుకొచ్చి 1.30 లక్షలకు పైగా ఉద్యోగాలను కల్పించి ప్రతి సంక్షేమాన్ని గడప ముందుకే తీసుకొచ్చి, ఎలాంటి సమస్యలైనా గ్రామంలోనే పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రతిగ్రామంలో గ్రామపరిపాలన విధానాన్ని తీసుకొచ్చి సుపరిపాలనను అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీకే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి సమస్యలైనా మండలంలో ఉన్న మండల కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేదని, నేడు అలాంటి పరిస్థితి లేకుండా వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి ఒక్కరికీ నవరత్న పథకాలు అందాలని నేరుగా వారి ఖాతాల్లోకే డబ్బులను జమ చేస్తున్నామన్నారు. గత టీడీపీ హయాంలో పింఛన్ వెయ్యి రూపాయలు ఇస్తే, ప్రస్తుతం వైఎస్సార్ సీపీ హయాంలో రూ.3 వేలు వరకు ఇస్తున్నామని చెప్పారు. అర్హులైన వారందరికీ ప్రతినెలా 1వ తేదీన తెల్లవారుజామున వలంటీర్లు ఇంటి వద్దకు వచ్చి మరీ పింఛన్ అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. వైఎస్సార్ సీపీ హయాంలో ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి కోసం కృషి చేస్తుంటే అబద్ధపు ప్రచారాలతో బురదచల్లే ప్రయత్నం చేస్తోంది పెత్తందారి వ్యవస్థ అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో యుద్ధంలో ప్రజలు మంచి వైపు అడుగులు వేయాలని కోరారు. సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలు గమనించి ప్రజామద్దతు తెలపాలని కోరారు.

కార్యక్రమంలో సర్పంచ్‌లు కోటిరెడ్డి, బ్రహ్మారెడ్డి, శేషిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు యాదవ్, ఎంపీపీ పగడాల జయశ్రీ వెంకట రామిరెడ్డి, జెడ్పీటీసీ విజయలక్ష్మీ రాజా, మండల కన్వీనర్ దండు చెన్నయ్య, సొసైటీ చైర్మన్ నాసరరెడ్డి, ఎంపీటీసీ జొన్నలగడ్డ కోటేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కొండలు రెడ్డి, మాజీ ఎంపీపీ ములకా రామ తులసిరెడ్డి, యలమందారెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు

పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు



పార్టీలో చేరిన వారితో మల్లెల రాజేష్‌నాయుడు

చిలకలూరిపేట: నియోజకవర్గంలో టీడీపీ ఉనికి కోల్పోతున్నదని... ఆ పార్టీ నేతలు సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్ సీపీలో చేరుతున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు చెప్పారు. మండలంలోని కట్టుబడివారిపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు, టీడీపీ క్రియాశీలనాయకులు మంగళవారం మల్లెల రాజేష్‌నాయుడు సమక్షంలో టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి మల్లెల రాజేష్‌నాయుడు వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు మాట్లాడుతూ టీడీపీది ముగిసిన చరిత్రగా అభివర్ణించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచులు తిమ్మిశెట్టి కోటేశ్వరరావు, కుంచపు వీరరాఘవులు, ముత్యాల వెంకయ్య, తిమ్మిశెట్టి సాంబశివరావు, నాయకులు చేమకూరి ఉమామహేశ్వరరావు, కటారి సుబ్బయ్య, కటారి నాగబాబు, తిమ్మిశెట్టి శివరామకృష్ణ, తిమ్మిశెట్టి శ్రీనివాసరావు, తిమ్మిశెట్టి వీరాంజనేయులు, ఉప్పు శ్రీనివాసరావు, ఉప్పు చంద్రారావు, నాగిశెట్టి సీతయ్య, గోరంట్ల కోటయ్య, తన్నీరు చిన్న అంకమ్మ, కుంచాల భూలక్ష్మి, ఏటి బాలకోటయ్య, గోరంట్ల కొండలు, మోపూరి రామారావు, యాదగిరి నాగేశ్వరరావు, గోరంట్ల ప్రసాద్, నాగిశెట్టి వెంకటేష్, ఉప్పు రామాంజనేయులు తదితరులు ఉన్నా రు. కట్టుబడివారిపాలెం గ్రామం నుంచి 100 కి పైగా క్రియాశీల నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుత్తా వేములయ్య, కట్టుబడివారిపాలెం గ్రామ సర్పంచ్ ముత్యాల రామారావు, మాజీ సర్పంచ్ మేరం శ్రీనివాసరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కారుమంచిలో జగనన్న ఆరోగ్య సురక్ష



శావల్యాపురం: మండలంలోని కారుమంచి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించినట్లు ఎంపీడీవో కొర్రపాటి కవితా చౌదరి మంగళవారం తెలిపారు. శిబిరంలో 350 మందికి వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి 14 రకాల వైద్య సేవలు ఉచితంగా అందజేసి అవసరమైన వారికి మందులు అందజేశామన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ విశ్రాంతం, ఎంపీటీసీ సభ్యులు బాబురావు, ఈపూరు మార్కెటు యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, కారుమంచి సొసైటీ చైర్మన్ బొల్లా వెంకట సాంబశివరావు, వైద్యాధికారులు శ్రీనివాసరెడ్డి, వంశీధర్‌రెడ్డి, రమ్య, పంచాయతీ కార్యదర్శి చింతా శ్రీనివాసరావు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వినుకొండ కమిషనర్‌గా కృష్ణవేణి



వినుకొండ(నూజెండ్ల): వినుకొండ మున్సిపల్ కమిషనర్‌గా కృష్ణవేణి మంగళవారం ఇన్‌చార్జి కమిషనర్ వెంకయ్య నుంచి పదవి బాధ్యతలు చేపట్టారు. తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం నుంచి ఎన్నికల విధుల్లో భాగంగా వినుకొండ కమిషనర్‌గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు.

జగనన్న పాలనలో రాష్ట్రంలో మహిళాభ్యుదయం

- జగన్‌కు మళ్లీ సీఎంగా మహిళలు అవకాశం ఇవ్వాలి
- మహిళలకు ఇళ్లపట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోపిరెడ్డి



మహిళలకు ఇళ్లపట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: రాష్ట్రంలో మహిళల ఆర్థికాభ్యుదయానికి కృషిచేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ప్రకాష్‌నగర్ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జగనన్న కాలనీల్లో మంజూరైన ఇళ్లపట్టాలను ప్రకాష్‌నగర్‌కు చెందిన మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి స్థలాలు పొందిన వారందరికీ ఇళ్లు కట్టుకునేలా తగిన నిధులు మంజూరు చేయిస్తామన్నారు. పట్టణంలో సుమారు ఎనిమిది వేల మందికి ఇళ్లపట్టాలు పంపిణీ చేశామన్నారు. మరో ఐదువందల మందికి ఇళ్లపట్టాలు ఇచ్చేందుకు భూమి సిద్ధం చేస్తున్నామన్నారు. మాయ మాటలు చెప్పి చంద్రబాబులాగా అధికారంలోకి రాలేదన్నారు. డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ కింద రూ.26 వేల కోట్లు అందజేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ ఏలూరి సుబ్బారెడ్డి, పూనూరి కోటిరెడ్డి, కామిరెడ్డి కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంలో సోషల్ ఆడిట్

బొల్లాపల్లి : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సామాజిక తనిఖీలు నిర్వహిస్తామని ఏపీవో జీఎస్ ఆంజనేయరాజు తెలిపారు. 15వ విడత సోషల్ ఆడిట్‌లో భాగంగా ఆడిట్ బృందం సభ్యులు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులను పరిశీలన చేపట్టారు. సోషల్ ఆడిట్ బృందం ఎస్ఆర్‌పీ పి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏడుగురు డీఆర్‌పీలు ఉపాధి హామీ పథకం పనుల తనిఖీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ తనిఖీల్లో పంచాయతీ రాజ్, గ్రామీణ నీటిసరఫరా విభాగం, సర్వశిక్షా అభియాన్, అటవీ శాఖకు సంబంధించిన చేపట్టిన పనుల్లో ఆయా శాఖల నుంచి రికార్డులను పరిశీలించి క్షేత్రస్థాయిలో పనుల తనిఖీలు చేపడతామని తెలిపారు.

అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు చేయండి

మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని



చిలకలూరిపేట: అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు చేయాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో మంగళవారం నిర్వహించారు. సమావేశానికి చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. ఎజెండాలోని అంశాలు చదవడం పూర్తి అయ్యాక చైర్మన్ మాట్లాడుతూ త్వరలో ఎన్నికల కోడ్ రానున్న నేపథ్యంలో వార్డుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ఏమైనా ఉంటే వాటి ప్రతిపాదనలను కౌన్సిలర్లు చేయాలని కోరారు. త్వరలో కౌన్సిల్ సమావేశం నిర్వహించి సంబంధిత పనులకు ఆమోదం తెలుపుకుందామని వెల్లడించారు. ఇప్పటి వరకు చేపట్టిన పలు అభివృద్ధి పనుల తాలూకు శిలాఫలకాలు ఏర్పాటు చేయక పోవడంపై కాంట్రాక్టర్ల తీరుపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే శిలాఫలకాలు ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చేసిన అభివృద్ధిని చెప్పుకోలేని పరిస్థితి ఉండరాదని హితవు పలికారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష టీడీపీ కౌన్సిలర్ గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రెవెన్యూ విభాగంలో ఓ ఉద్యోగి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనికి చైర్మన్ స్పందిస్తూ ఎవరైనా ఉద్యోగి అవినీతికి పాల్పడితే విచారించి వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. తిరిగి గంగా శ్రీనివాసరావు రాజకీయ పరంగా అవినీతి ఆరోపణలకు దిగడంతో పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి ఇతర వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు టీడీపీ సభ్యుడి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నోరుందిగదా అని ఆరోపణలు చేయడం కాదని, ఎక్కడ అవినీతి జరిగిందో నిరూపించాలని నిలదీశారు. సమావేశంలో గందరగోళం నెలకొన్న నేపథ్యంలో ఎజెండాలో పొందుపరిచిన నాలుగు అంశాలతో పాటు టేబుల్ ఎజెండాలో ప్రతిపాదించిన మరో రెండు అంశాలకు ఆమోదం తెలుపుతూ చైర్మన్ సమావేశాన్ని ముగించారు.



టీడీపీ సభ్యుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు

గర్భిణికి ఆర్థిక సహాయం



యడ్లపాడు: నిరుపేద కుటుంబానికి యడ్లపాడు రణ వీరాంజనేయ స్వామి బ్రాహ్మణ సమాఖ్య వారు ఆర్థిక సాయం అందించింది. తిమ్మాపురం కృష్ణగంగ నూలుమిల్లులో ఉపాధి కోసం కొద్దికాలం కిందట సి.హెచ్. రమేష్ కుటుంబ సభ్యులు వలస వచ్చారు. రమేష్ కుమార్తె రమ్య ప్రసవ ఖర్చులకు సాయం అందించాలని కోరడంతో మంగళవారం రూ. 21 వేలు సదరు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు కొండ కావూరి శేఖర్ శర్మ కార్యదర్శి మైదవలు శేషగిరిరావు సభ్యులు కాకుమాను శ్రీనివాసరావు మైదవలు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఐఈసీఈకి 68 మంది కృష్ణవేణి విద్యార్థులు ఎంపిక



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ నాతాని, అధ్యాపకులు

నరసరావుపేట ఈస్ట్: కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు చెందిన 68 మంది విద్యార్థులు ఇంపీరియల్ ఎడ్యుకేషనల్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ (ఐఈసీఈ) కాకినాడ ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన క్యాంపస్ డ్రైవ్‌లో 250 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. కంపెనీ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించిన రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, హెచ్‌ఆర్ రౌండ్స్ అనంతరం 68 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నట్లు వివరించా రు. ఎంపికైన వారికి రూ.2.5 లక్షల రూపాయల వార్షిక వేతనం అందుతుందని తెలిపారు. కళాశాలలో విద్యతో పాటు విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి కల్పన లక్ష్యంగా తరగతి విద్యా బోధనతో పాటు పోటీ పరీలకు అవసరమైన తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఐఈసీఈ ప్రతినిధులు జి.మల్లేష్, సయ్యద్ బషీర్, కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బాల కోటేశ్వరరావు, కె. సతీష్ తదితరులు పాల్గొన్నారు. డిగ్రీ పూర్తి అయిన అనంతరం విద్యార్థులు ఉద్యోగాల్లో చేరతారని తెలిపారు.

బాధ్యతలు చేపట్టిన కొత్త యంత్రాంగం



నయీమ్ అహమ్మద్ (నూజెండ్ల)



బి.వి.రమణారావు (బొల్లాపల్లి)

వినుకొండ(నూజెండ్ల): నూజెండ్ల తహసీల్దార్‌గా మహమ్మద్ నయీమ్ అహమ్మద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల నేపథ్యంలో ప్రకాశం జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌ను కార్యాలయ సిబ్బంది కలిసి అభినందనలు తెలియజేశారు.

బొల్లాపల్లి తహసీల్దారుగా...

బొల్లాపల్లి : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జరిగిన బదిలీల్లో భాగంగా మండల తహసీల్దార్‌గా బి.వి.రమణారావు మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రకాశం జిల్లా కొత్తపట్నం నుంచి బదిలీపై బొల్లాపల్లి వచ్చారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం, రెవెన్యూ కార్యకలాపాలపై మండల వాసులకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం

- ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి

రొంపిచర్ల: ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని ఆరేపల్లి గ్రామంలో ఆయన సోమవారం రాత్రి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించి న అనంతరం రూ. 1.18 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయ తలపెట్టిన ఇంటింటికి మంచి నీటి కుళాయి కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. ఆరేపల్లిలో ఇప్పటి వరకు రూ.11.55 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. 97 మంది రైతులకు అగ్రహార భూములకు పట్టాలిచ్చామన్నారు. ఇంకా పట్టా లు తీసుకోవాల్సిన వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజలు కష్టకాలంలో ఉన్నప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వలంటీర్ వ్యవస్థ ప్రతి కుటుంబానికి అండగా ఉందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాల పథకాల ద్వారా రైతాంగానికి సంవత్సరానికి ఒక్కొక్క రైతుకి రూ.13,500 చొప్పున రూ.67,500లు అందించారన్నా రు. డ్వాక్రా మహిళలకు ఆసరా పథకం కింద రూ.26 వేల కోట్ల రూపాయలు అందించారన్నారు. అదే విధంగా ఆరేపల్లి గ్రామంలో రూ.36 లక్షల రూపాయలతో పాఠశాలను అభివృద్ధి చేశారన్నారు. దీంతో పేద పిల్లలు కూడా డబ్బులున్న వారి పిల్లలతో పోటీపడి ఇంగ్లిష్ మీడియం చదువుకుంటున్నారన్నారు. రూ.1.18 కోట్ల రూపాయలతో నూతన ఓవర్ హెడ్ ట్యాంక్‌ను నిర్మించి ఇంటింటికి మంచినీటిని అందిస్తామన్నారు. 157 మందికి ఈ గ్రామంలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామన్నారు. ఇంకా అర్హులైన వారు దరఖాస్తు చేసుకుంటే ఇళ్ల పట్టాలు ఇస్తామన్నారు. తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటే పథకాలన్నీ కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇర్లా వెంకటరత్నం, ఎంపిటీసీ మోతుకూరి వెంకటేశ్వర్లు, బండారు చిన ఏడు కొండలు, పూనూరి భాస్కర్‌రావు, దారా రాజు, గుడిపాటి బులకొండ, ఎంపీపీ గడ్డం వెంకట్రావు, మండల పార్టీ అధ్యక్షుడు కురుగుంట శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ చైర్మన్ రామకృష్ణ, వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పడాల సాంబశివారెడ్డి, పడాల చక్రారెడ్డి, పునుగోటి వెంకట్రావు, గాడిపర్తి సీతయ్య, గుండాల వెంకటేష్, పచ్చవ రవీంద్రబాబు, పునుగోటి వెంకట్రావు, ముంద్రు హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొండవీడు ఖ్యాతి దశదిశలా వ్యాప్తి చెందాలి

- 10,11 తేదీల్లో కొండవీడు ఫెస్ట్–2024
- కలెక్టర్ శివశంకర్ లోతేటి
- ఉత్సవాలకు సంబంధించి కొండపై అధికారులతో సమావేశం



ఉత్సవాలలో చేపట్టాల్సిన వివిధ ప్రాజెక్టులను వివరిస్తున్న కలెక్టర్ శివశంకర్ లోతేటి

యడ్లపాడు: చారిత్రక పర్యాటక ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా కొండవీడు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. స్థానిక కొండవీడు కోటను మంగళవారం రాత్రి ఆయన వివిధ శాఖల అధికారులతో సందర్శించారు. చెక్‌పోస్టు వద్ద నుంచి కొండపై ఉన్న చారిత్రక ప్రదేశాలు, పురాతన కట్టడాలు, రాష్ట్ర ప్రభుత్వ కొండవీడు–నగరవనంలో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కొండపై గజబోలలో జిల్లా అధికారులతో ఉత్సవాల నిర్వహణపై సమీక్షను ఏర్పాటు చేశారు. ఉత్సవాలను గురించి కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 10, 11 తేదీల్లో కొండవీడు ఫెస్ట్–2024 పేరుతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పర్యాటకులకు ఆసక్తి, ఆకర్షణతో పాటు కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపేందుకు పలు కార్యక్రమాలను అందుబాటులోకి తెస్తున్నామని వివరించారు. ఉత్సవాల సందర్భంగా హెలీకాప్టర్, హాట్ బెలూన్, హార్స్ రైడింగ్, పారా మోటర్‌గ్లెడ్డైంగ్, బోటింగ్, సైకత శిల్పాల ఏర్పాటు సందర్శకులకు ప్రత్యేకంగా ఆకట్టుకుంటాయన్నారు. వీటితో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. హెలిప్యాడ్ నిర్మాణం, హాట్ బెలూన్, హార్స్ రైడింగ్, పారా మోటర్ గ్లెడ్డింగ్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన వేదిక, చిన్నారులకు ప్లే ఏరియా, సైకిత శిల్పాలు తదితర వాటిని ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలన్న విషయాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఆయా ప్రదేశాలను స్వయంగా పరిశీలించారు. ఆయా పనుల్ని వేగవంతంగా చేయాలని ఆదేశించారు. ఉమ్మడి కృష్ణా, ప్రకాశం, గుంటూరు జిల్లాల నుంచి ఈ ఉత్సవాలకు భారీగా వచ్చేలా ఆయా శాఖల అధికారులు, మీడియా, ఈ ప్రాంత ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. కొండవీటికోట పర్యాటక కేంద్రంగా మరింత ఖ్యాతి గణించి, గిరిదుర్గం చారిత్రక అంశాలు దశదిశాలా వ్యాప్తి చెందాలని ఈఫెస్ట్ అంతిమ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ట్రైనీ కలెక్టర్ కల్పనశ్రీ, అటవీశాఖ అధికారి ఎస్ రామచంద్రారావు, జిల్లా అధికారులు జోసెఫ్‌కుమార్, బాలునాయక్, మురళి, బెన్నీ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా విధులు నిర్వహించండి



గ్రూపు సభ్యులను విచారణ పాల్గొన్న వైఎస్సార్ క్రాంతి పథకం అధికారులు

శావల్యాపురం: వైఎస్సార్ క్రాంతి పథకం అధికారులు సిబ్బంది ఫిర్యాదులకు తావులేకుండా తమ విధులు అంకిత భావంతో నిర్వహించాలని జిల్లా వైస్సార్ క్రాంతి పథకం కార్యాలయం డీఎంపీ లీగల్ కంప్లైనర్ గాలం కృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రం శావల్యాపురంలో శ్రీరామా మహిళా సభ్యులు ఆర్థిక లావాదేవీలపై జిల్లా అధికారుల ఆదేశాలు మేరకు విచారణ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూపు సభ్యులు నెలవారి సమావేశాలు పుస్తక నిర్వహణ తప్పనిసరిగా జరిగేలా క్షేత్రస్థాయిలో గ్రామసమాఖ్యా సంఘాల్లోని సభ్యులు వైఎస్సార్ క్రాంతి పథకం కార్యాలయ అధికారులు సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రూపుల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం ప్రత్యేకంగా నెలవారి వేతనాలు ఇస్తుందని ఎవరికి రూపాయి ఇవ్వాల్సిన పనిలేదని అధికారులు వెల్లడించారు. మహిళా సభ్యులకు సంబంధించిన రికార్డు సక్రమంగా లేకపోవటంలో అధికారులు తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. దానికి తోడు రికార్డులు రాయడానికి , రుణం మంజూరు చేయించినప్పుడు ఒక్కో సభ్యురాలు నుంచి రూ. 600లు నగదు యానిమేటర్ వసూలు చేసినట్లు గ్రూపు సభ్యులు అధికారులు దృష్టికి తీసుకొచ్చారు. మహిళా సంఘాల్లోని సభ్యులు అభ్యున్నతికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటే క్షేత్రస్థాయిలో వైఎస్సార్ సీపీ అధికారులు పర్యవేక్షణ పూర్తిస్థాయిలో కొరవడటంలో ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయని గ్రూపు సభ్యులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గ్రూపు సభ్యులు చెప్పిన అంశాలన్నీ లిఖిత పూర్వకంగా నమోదు చేసుకున్నామని జిల్లా అధికారులకు నివేదిక రూపంలో అందజేస్తామని కృష్ణ వెల్లడించారు. ఏపీయం జి.వాసుబాబు, సీసీలు గొట్టం రమాదేవి, ఖాజావలీ సమావేశంలో పాల్గొన్నారు.

మౌలిక వసతులు సక్రమంగా ఉండాలి



పోలింగ్ కేంద్రంలో వివరాలు తెలుసుకుంటున్న తహసీల్దార్ నక్కా లక్ష్మీ లావణ్య

శావల్యాపురం: రానున్న అసెంబ్లీ ఎన్నికలు సజావుగా ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా ప్రజలందరు సహకరించాలని తహసీల్దారు నక్కా లక్ష్మి లావణ్య అన్నారు. మంగళవారం మండలంలోని వేల్పూరు, గంటావారిపాలెం, పోట్లూరు, తదితర గ్రామాల్లో రెవెన్యూ అధికారులు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ మండలంలో 34 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఇప్పటి వరకు 18 పోలింగ్ కేంద్రాలను సందర్శించి వాటిలో మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించామన్నారు. ఎన్నికల కమిషనర్ నిబంధనల మేరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కు కల్పిస్తామన్నారు. బీఎల్‌వోలు తమ విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. నవరత్నాల పేదలందరికీ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో 1282 మంది లబ్ధిదారులకు 1006 లబ్ధిదారులు సమగ్ర వివరాలు గ్రామ సచివాలయాల్లో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణలో ఆన్‌లైన్‌లో నమోదు కార్యక్రమం చకచకా పనులు ఇప్పటి వరకు 78 శాతం పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు వేముల వెంకట నాగరాజు, పేరిపోముల నాసరయ్య, వీఆర్వోలు వీరవల్లి నాగ సంతోష లక్ష్మి, మల్లెల రాధ, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.